# ఆంధ్రప్రదేశ్ పశువుల బందె చట్టం - 1871

సెక్షన్ 10 : పంట పొలాన్ని చెడగొట్టే పశువులు : పంట పొలంలోకి అక్రమంగా చొరబడి పైరును చెడగొట్టే పశువులను ఆధీనంలోకి తీసుకుని 24 గంటల్లోపు గ్రామ బందెల దొడ్డిలో బంధించే అధికారం ఆ భూమి యజమాని, భూమిని సాగు చేస్తున్న వ్యక్తి కౌలుకు తీసుకున్న వ్యక్తి, తనఖా ద్వారా ఆధీనంలో వుంచుకున్న వ్యక్తికి వుంటుంది.

పోలీసుల సహకారం : పైన పేర్కొన్న సందర్భంలో యజమాని చర్యలను ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేసినా, బంధించబడిన పశువులను బలవంతంగా విడిపించేందుకు పూనుకునే ప్రయత్నం చేసినట్టు ఫిర్యాదు చేసిన సందర్భంలో ప్రతి పోలీసు ఉద్యోగి అటువంటి చర్యలను నిరోధించాలి.

సెక్షన్ : రహదారులు, కాలువలు, గట్లును పాడు చేస్తున్న పశువులు : విహార స్థలాలు, కాలువలు, గట్లు వనాలు, రహదారులను పశువులు పాడుచేస్తున్నప్పుడు సంబంధిత అధికారులు లేదా పోలీసులు పశువులను పట్టుకొని 24 గంటలలోపు దగ్గరలోని బందెకు పంపాలి.

సెక్షన్ 24 : ఎదిరించినందుకు శిక్ష : చట్ట ప్రకారం స్వాధీనంలోకి తీసుకోదగిన పశువులను స్వాధీనపరచుకోకుండా ఎవరైనా అడ్డగించినా, లేదా స్వాధీనపరచుకున్న వ్యక్తి నుంచి, బందె నుంచి తీసుకొని పోయినా, బందెల దొడ్డిలోని పశువులను అక్రమంగా విడిపించుకుపోయినా అది నేరం. ఈ నేరం చేసిన వ్యక్తికి 6 నెలలకు మించని జైలు శిక్ష, లేదా రూ. 500 లకు మించని జరిమానా లేదా రెండూ విధించవచ్చు.